సూర్య 18వ వసంతంలోకి...

ఆదిలాబాద్ సూర్య

www.suryaa.com

శనివారం 12 ఏప్రిల్ 2025 పేజీలు 04

★ మంచిర్యాల ★ నిర్మల్ ★ కొమురం భీం ఆసిఫాబాద్




# మహాత్మ జ్యోతిబాపూలే ఆశయాలను కొనసాగిద్దాం

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,ఏప్రిల్ 11, సూర్య మేజర్ న్యూస్ :** బడుగు, బలహీన వర్గాలు, దళిత, గిరిజన ప్రజల సంక్షేమం కోసం, స్త్రీ-పురుష సమానత్వం కోసం అంకిత భావంతో కృషి చేసిన



మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే ఆశయాలను కొనసాగిద్దామని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహాత్మ జ్యోతిబాపూలే 198వ జయంతి వేడుకలకు ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి,డి.సి.సి. అధ్యక్షులు విశ్వప్రసాద్ రావు,మాలి కుల సంఘాల నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు లతో కలిసి మహాత్మా జ్యోతిబాపూలే చిత్రపటం వద్ద జ్యోతిని



వెలిగించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బడుగు, బలహీన, దళిత, గిరిజన ప్రజల సంక్షేమం, స్త్రీ-పురుష సమానత్వం కోసం తమ జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే అని అన్నారు. సమగ్ర ఆధునిక అవగాహన కలిగిన మహెూన్నత వ్యక్తి, సమానత్వం, సమ సమాజం కోసం 2 శతాబ్దాల క్రితమే పోరాటాలు చేసి ప్రజలను చైతన్యవంతం చేశారని తెలిపారు. కుల వివక్షను ప్రత్యక్షంగా అనుభవించిన పూలే, వివక్షను అంతం కావాలని పరితపించారని, అసమానతలు, కుల వ్యవస్థ అంతం చేయాలని ఆనాడే నిర్ణయించుకుని పోరాటాలు చేశారని తెలిపారు. మహిళలు చదవకూడదు అనే ఆంక్షలు ఉన్న ఆ రోజుల్లో తన భార్య సావిత్రిబాయికి తానే గురవై ఈ దేశానికి తొలి మహిళ ఉపాధ్యాయురాలిని అందించారని అన్నారు. జిల్లా కేంద్రంలో పూలే విగ్రహం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, ఇలాంటి మహనీయుల చరిత్ర భావితరాల వారికి అందించాలని తెలిపారు.

ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ స్త్రీల హక్కుల కొరకు పోరాడి స్త్రీలకు విద్య అందించిన మహనీయుడని తెలిపారు. మాలి కుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వ ఆధ్వర్యంలో కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి సజీవన్, ఆసిఫాబాద్ మాజీ జెడ్ పి టి సి అరిగెల నాగేశ్వర్రావు, కాంగ్రెస్ పార్టీ ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్యాం నాయక్, మాలి కులాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సెండే వాసు, నగోషా శంకర్, వెనుకబడిన తరగతుల సంక్షేమ సంఘం అధ్యక్షులు రూప్ నార్ రమేష్, ఎం ఆర్ పి ఎస్ జాతీయ నాయకులు కేశవరావు, వివిధ కులాల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### గ్రామపంచాయతీల పరిధిలో

# సంక్షేమాభివృద్ధి పనులను సమర్థవంతంగా నిర్వహించాలి



## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** జిల్లాలోని గ్రామపంచాయతీల పరిధిలోని చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమం కార్యక్రమాలను అధికారులు సమన్వయంతో పని చేసి సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, ఇన్చార్జ్ జిల్లా సంక్షేమాధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ. పురుషోత్తం లతో కలిసి డివిజనల్ పంచాయతీ అధికారులు, మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు,సి.డి.పి.ఓలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టి.బి. ముక్త గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దేందుకు పంచాయతీ అధికారులు సమన్వయంతో పని వేయాలని, 2025 సంవత్సరం పూర్తి అయ్యేలోగా క్షయ వ్యాధిరహిత గ్రామపంచాయతీలుగా మార్చాలని తెలిపారు. క్షయ వ్యాధిని గుర్తించేందుకు చెస్ట్ ఎక్స్-రే గుర్తించడం జరుగుతుందని,6 నెలలు అంతకు మించి క్రమంగా తప్పకుండా వైద్య సేవలు అందించి నియంత్రించవచ్చని, వ్యాప్తిని అరికట్టవచ్చని తెలిపారు. క్షయ వ్యాధిగ్రస్తులకు పోషణ మద్దతు క్రింద నెలకు 1000 రూపాయలు అందించడం జరుగుతుందని, ఒకరి నుండి ఒకరికి వేగంగా వ్యాప్తి చెందే ఈ వ్యాధిని తగు జాగ్రత్తలు పాటించి నిర్మూలించే విధంగా గ్రామాలలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ నెల 22వ తేదీ వరకు కొనసాగుతున్న పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా ఈ నెల 15, 16 తేదీలలో ప్రతి గ్రామపంచాయతీలో 0-5 సం.ల వయస్సు గల పిల్లల బరువు, ఎత్తు, ఎడుగుడులపై పంచాయతీ కార్యదర్శులు పరీక్షించాలని, ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించి వారి ఎదుగుదలకు కృషి చేయాలని తెలిపారు.ప్రతి గ్రామపంచాయతీలలో అనాథలు, తల్లి/తండ్రి ఒక్కరు ఉన్న పిల్లలను గుర్తించి వారి పూర్తి వివరాలను సేకరించాలని, పాఠశాలలకు వచ్చే 6-18 సం.ల వయస్సు గల విద్యార్థులలో మూగ, చెవుడు, అంధులు, అంగ వైకల్యం, మానసిక దివ్యాంగులను గుర్తించి వారిపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని,



పాఠశాలకు క్రమం తప్పకుండా వచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రతి గ్రామపంచాయతీలో 0-5 తరగతుల వరకు ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల పిల్లలు, బి.ఈడి, /డ్ ఈడి, వాలంటీర్లను గుర్తించి వారి సహాయంతో వేసవిలో రోజుకు 2 గంటల సేపు ప్రత్యేక తరగతులు నిర్వహించడం ద్వారా పిల్లల పఠనా సామర్థ్యాలను పెంపొందించాలని తెలిపారు. రేషన్కార్డు పరిశీలన యాప్ ద్వారా గ్రామీణ ప్రాంతాలలో 1 లక్షా 50 వేల రూపాయల లోపు వార్షిక ఆదాయంతో పాటు ఇతర అర్హతలు గల వారిని గుర్తించాలని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఈ నెల 30వ తేదీలోగా అర్హత గల వారిని గుర్తించాలని, ఎంపికైన వారికి శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వేసవి అయినందున గ్రామపంచాయతీలలో ప్రతి ఇంటికి నిరంతరం త్రాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, ఏదైనా సమస్య తలెత్తినట్లయితే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని, ఇందు కొరకు ప్రతి మండల ప్రత్యేక అధికారి వద్ద 5లక్షల రూపాయల నిధులను అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. ప్రధానమంత్రి విశ్వకర్మ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ మే 25వ తేదీ లోగా పూర్తి చేయాలని తెలిపారు. గ్రామపంచాయతీలలో అంతర్గత రహదారులు, మురుగు కాలువలు, ఇంకుడు గుంతలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజల అవసరాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని, జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం క్రింద చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. షెడ్యూల్డ్ తెగల జనాభా గల ప్రాంతాలను గుర్తించి జటవీశాఖ అధికారుల సమన్వయంతో అటవీ ప్రాంతాలు, పోడు భూములలో వెదురు మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా దరఖాస్తుల పరిశీలన పారదర్శకంగా నిర్వహించాలని, దరఖాస్తుల తిరస్కరణకు గల కారణాలను స్పష్టంగా నమోదు చేయాలని పించనా దారుల జాబితాలో వలసదారులు, మరణించిన వారిని గుర్తించి ప్రతి నెల 20వ తేదీలోగా మరణించిన వారి వివరాలు సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి. అధికారికి అందించాలని, తద్వారా జాతీయ కుటుంబి ప్రయోజన పథకం, స్పౌజ్ ఫించన్ లబ్ది పొందేలా చూడాలని తెలిపారు. గ్రామపంచాయతీల పరిధిలో అనుమతి లేకుండా ఎలాంటి నిర్మాణాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించి నిర్మాణాలు చేపట్టినట్లయితే తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం గ్రామపంచాయతీల వారిగా అభివృద్ధి పనుల పురోగతి సమీక్షించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### కలెక్టరేట్లో ఘనంగా మహాత్మ జ్యోతిబా

# పూలే జయంతి వేడుకలు

**నిర్మల్ ఏప్రిల్ 11, సూర్య మేజర్ న్యూస్.** మహాత్మ జ్యోతిబా పూలే జయంతి వేడుకలను శుక్రవారం కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అదనపు కలెక్టర్లు, ఇతర జిల్లా అధికారులు జ్యోతి బా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు జ్యోతిబా పూలే అని కొనియాడారు. అస్పృశ్యత, అంటరానితనం, కులవివక్షత వంటి సామాజిక రుగ్మతలను నిర్మూలించేందుకు జ్యోతిబా పూలే పోరాటం, చూపిన తెగువ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆనాటి కాలంలో ఉన్న వివక్షతకు వ్యతిరేకంగా పోరాడి మహిళల అభ్యున్నతికి పాటుపడ్డారని తెలిపారు.స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిబా పూలే తన భార్య సావిత్రిబాయి పూలే తో కలిసి మహిళల విద్యకు ఆజన్మాంతం కృషి చేశారని తెలిపారు. మహిళా విద్యను ప్రోత్సహించడానికి దేశంలోనే మొట్టమొదటిసారిగా తొలి బాలిక పాఠశాలను ప్రారంభించారన్నారు.



జ్యోతిబా పూలే జీవిత చరిత్రను భావితరాలకు తెలియజేసే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. మహనీయుల జయంతి వేడుకలు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయమని తెలిపారు. ప్రతి ఒక్కరూ జ్యోతిబా పూలే ను మార్గదర్శకంగా తీసుకొని, ఆయన ఆశయాలకు కృషి చేయాలనీ కోరారు. జిల్లా కేంద్రంలో జ్యోతిబాపూలే భవనం, విగ్రహం ఏర్పాటు కోసం పలువురు సంఘ నాయకులు అధికారులకు విజ్ఞప్తి చేయగా, జ్యోతిబాపూలే భవన ఏర్పాటు దిశగా ప్రయత్నం చేస్తామని అదనపు కలెక్టర్లు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి శ్రీనివాస్, ఎస్సీ సంక్షేమ అధికారి రాజేశ్వర్ గౌడ్, మైనారిటీ అధికారి మోహన్ సింగ్, సిపిఓ జీవరత్నం, ఎల్డిఎం రామ్ గోపాల్, జిల్లా పరిశ్రమల మేనేజరు నరసింహారెడ్డి, వివిధ కుల సంఘాల నాయకులు నర్సాగౌడ్, భాస్కర్, ప్రభాకర్, మనోజ్, ముదుగు సత్యనారాయణ గౌడ్, ఇతర నాయకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
శనివారం 12 ఏప్రిల్ 2025

### అసమానతలను తొలగించేందుకు విశిష్ట కృషి చేసిన

# మహెూన్నత వ్యక్తి "మహాత్మా జ్యోతిభాపూలే"

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :** సమాజంలో అసమానతలను తొలగించడంతో పాటు బాలికా విద్యను ప్రోత్సహించి మహిళలకు సమాన అవకాశాల కొరకు పోరాడిన మహెూన్నత వ్యక్తి మహాత్మా



జ్యోతిభాపూలే అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిభాపూలే 198వ జయంతి వేడుకలకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ.పురుషోత్తం, జిల్లా అధికారులు, కుల సంఘాల ప్రతినిధులతో కలిసి హాజరై పూలే చిత్రపటం వద్ద జ్యోతిని వెలిగించి పూలమాల వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్



మాట్లాడుతూ బడుగు, బలహీన, దళిత, గిరిజన ప్రజల సంక్షేమం కోసం, మహిళలు చదువు నేర్చుకోవాలనే సంకల్పంతో విశిష్ట కృషి చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే ఆచరించిన ఆశయాలను అందరం కొనసాగించాలని అన్నారు. బాలికా విద్యను ప్రోత్సహిస్తూ మహిళలు చదువుకున్నట్లయితే కుటుంబంతో పాటు దేశం అభివృద్ధి చెందుతుందని, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో మహిళల సమానత్వం కొరకు కృషి చేశారని తెలిపారు. ఆ కాలంలో బాలికా విద్య కోసం ముందుగా తన భార్య సావిత్రిబాయి పూలేకు చదువు నేర్పి దేశంలోనే మొట్టమొదటి ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్ది ఆదర్శంగా నిలిచారని అన్నారు. అణిచివేతకు గురవుతున్న బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి, సమాజంలో సమాన స్థానం అందించేందుకు తమ జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. కుల వివక్ష, అసమానతలను అంతం చేయాలని అనాడే నిర్ణయించుకుని పోరాటాలు చేశారని తెలిపారు. మహనీయుల చరిత్రను భావితరాలకు అందించి సన్మార్గంలో నడిచేలా అందరం సమిష్టిగా కృషి చేయాలని, మహాత్మా జ్యోతిభాపూలే ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు అనుసరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కుల సంఘాల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 14వ తేదీ వరకు

### రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్వీకరణ

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**


**ఆసిఫాబాద్ ప్రతినిధి,ఏప్రిల్ 11, సూర్య మేజర్ న్యూస్ :** నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం కొరకు దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 14వ తేదీ వరకు కల్పించిన అవకాశాన్ని అర్హత గల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రమంలో ఈ నెల 12, 13, 14 తేదీలలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మునిసిపల్ కార్యాలయాలలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రాలు కార్యాలయ పని వేళలలో తెరిచి ఉంటాయని, అర్హత గల అభ్యర్థులు సకాలంలో దరఖాస్తులు అందజేయాలని తెలిపారు. ఆయా తేదీలలో 3 రోజుల పాటు ప్రజాపాలన కేంద్రాల సిబ్బంది, డేటా ఎంట్రీ ఆపరేటర్లు కార్యాలయ పని వేళలు ఉదయం 9 గం.ల నుండి సాయంత్రం 5 గం.ల వరకు విధులకు తప్పనిసరిగా హాజరు కావాలని, దరఖాస్తుదారుల నుండి దరఖాస్తులు స్వీకరించాలని తెలిపారు.

# ఆపరేషన్ ఛబుత్ర ప్రారంభం

### - అర్ధరాత్రి అనవసరంగా, అకారణంగా సంచరించే వారిపై చర్యలు.



**ఆదిలాబాద్, ఏప్రిల్ 11 సూర్య మెజార్ న్యూస్ :** అర్ధరాత్రి పట్టణాలలో అనవసరంగా, అకారణంగా తిరిగే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ ఛబుత్ర ప్రారంభం చేయనున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఆదిలాబాద్ పట్టణంలో రాత్రి 12 గంటల సమయంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి నేతృత్వంలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించగా యువత ప్రజలు పెద్ద ఎత్తున అకారణంగా అనవసరంగా సంచరిస్తున్న 150 మందిని ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించి కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందని, తదుపరి యువతను వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని తెలిపారు. ఇలా ఆదిలాబాద్ పట్టణంలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, పదేపదే సంచరిస్తూ పట్టుబడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని పేర్కొన్నారు. అకారణంగా ఎవరైనా రోడ్లపై, గద్దెలపై, హెూటళ్ల, ప్రధాన కూడళ్ల వద్ద, అనవసరంగా కూర్చోకుండా ఉండాలని సూచించారు. పట్టణంలో రాత్రి 10:30 తర్వాత అత్యవసర దుకాణాలు మినహా మిగిలిన వ్యాపార సమూహాలన్నీ మూసి వేయబడతాయని, ప్రజలు యువత బయట తిరగడం కూర్చోవడం లాంటివి చేయకూడదు అని తెలియజేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంత వాతావరణం కలుగజేయడానికి యువత ఎలాంటి గొడవలకు దారి తీయకుండా ఉండేందుకు, ప్రమాదాల నివారణకు ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాను నేర రహిత ఆదిలాబాద్ పట్టణంలో ఎలాంటి నేరాలు, ఘోరాలు జరగకుండా నేరస్తులను గుర్తించడంలో, పట్టుకోవడంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదని ఉద్దేశంతో ఆపరేషన్ ఛబుత్ర నిర్వహించడం జరుగుతుందన్నారు. అర్ధరాత్రి ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డితో పాటు పట్టణ సీఐలు బి సునీల్ కుమార్, కరుణాకర్, రూరల్ సీఐ ఫనిధర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి,టి మురళి,బి శ్రీపాల్, ఎన్ చంద్రశేఖర్,ఎస్ఐలు ముజాహిద్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### మహాత్మా జ్యోతి బాపూలే సేవలు

# మరువలేనివి

**- జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్, ఏప్రిల్ 11, సూర్య మేజర్ న్యూస్** మహాత్మా జ్యోతి బా పూలే జన్మదిన వేడుకలనుశుక్రవారం బీసీ స్టడీ సర్కిల్లో కలెక్టర్ రాజర్షి షా, ఎమ్మెల్యే పాయల్ శంకర్తో కలిసి జ్యోతి బాపూలే విగ్రహనికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించరు. అనంతరం భూక్తా పూర్ పూలే చౌక్ లో జ్యోతి బా పులే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించిన తరువాత జడ్పీ సమావేశ




మందిరంలో ఏర్పాటు చేసిన జ్యోతిబా పూలే జయంతి వేడుకలను జిల్లా కలెక్టర్ రాజర్షి షా, శాసన సభ్యులు పాయల్ శంకర్.జ్యోతి ప్రజ్వలన గావించి మహాత్మా జ్యోతి బా పూలే చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్కోచ్ అవార్డు అందుకున్న సందర్భంగా శాసన సభ్యులు, బీసీ సంఘాల నాయకులు జిల్లా కలెక్టర్ను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, స్త్రీల విద్య కోసం పాటుపడిన మహాత్మా జ్యోతి బా పూలే అందరికి ఆదర్శ ప్రాయుడని జిల్లా కలెక్టర్ అన్నారు.జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు.మహిళలకు విద్యను అందించేందుకు అహర్నిశలు శ్రమించిన మహాత్మ జ్యోతిరావు పూలే సామాజిక కార్యకర్త, మేధావి, కులాలకు అతీతంగా బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం, వారిలో ఆత్మ స్థైర్యం కల్పించి హక్కుల కోసం పోరాడి సాధికారతకు కృషి చేశారని అన్నారు. తన భార్య సావిత్రిబాయి పూలే తో కలిసి భారత దేశంలో మహిళలకు విద్యను అందించేందుకు పాఠశాలలను ప్రారంభించి విద్యను సమాన హక్కుగా మహిళలకు అందించేందుకు కృషి చేశారని ఆయన తెలిపారు.

ఎమ్మెల్యే పాయల శంకర్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతి బా పూలే చేసిన కృషి మరువలేనిదని ఆయన ఆశయాలను, అడుగుజాడల్లో నడవాలని అన్నారు చదువుతోనే సామాజిక అభివృద్ధి జరుగుతుందని భావించిన ఆయన ఆ రోజుల్లోనే విద్యాభివృద్ధికి కృషి చేశారని ఆయన అన్నారు ఆయన ఆశయాలకు అనుగుణంగా సామాజికంగా అన్ని వర్గాలు అభివృద్ధి చెందేందుకు పాటుపడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్ డి ఓ వినోద్ కుమార్, బిసి సంక్షేమ శాఖ అధికారి రాజలింగు , డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, బిసి సంఘ అధ్యక్షులు దత్తు, సెక్రటరి కలాల శ్రీనివాస్, మాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్, విజయ్ కుమార్, బీసీ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా పై ఉక్కు పాదం

**ఆదిలాబాద్, (జైనాథ్ ), సూర్య మేజర్ న్యూస్ :** జిల్లాలో ఎక్కడ ఎలాంటి అక్రమ దందాలు, అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించిన కఠిన చర్యలు తీసుకోవాలని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ ఆదేశాల మేరకు అదిలాబాద్ డిఎస్పి జీవన్ రెడ్డి, ఆధ్వర్యంలో జైనథ్ సిఐ డి. సాయినాథ్, జైనత్ ఎస్సై వి.పురుషోత్తం మరియు పోలీస్ సిబ్బంది శివాజీ, నర్సింగ్,మనోజ్ లు కలిసి జైనథ్ మండలం సాంగ్వి గ్రామంలో పెనుగంగ నది నుండి ఇసుక అక్రమంగా తరలిస్తున్నారని సమాచారం మేరకు అర్థ రాత్రి సమయంలో సాంగ్వి నుండి ఆదిలాబాద్ కు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు టిప్పర్లను ఒక జేసీబీ ను సీజ్ చేసి అట్టి వాహనాలు నడుపుతున్న డ్రైవర్లు గంగాధర్, షేక్ మోసిన్, వెంకటేష్,సతీష్ మరియు వాటి వాహనాల యజమానులు వంగల తిరుపతిరెడ్డి, రాకేష్ రెడ్డి, కొండా లక్ష్మణ్, జ్ఞానేశ్వర్ ఇట్టి ఇసుక సరఫరా చేయు వ్యక్తులు పెందూరు గణేష్, పెందూర్ మాధవ్, నాగుల నరేష్ లపై ఇసుక దొంగతనం క్రింద కేసు నమోదు చేయడం జరిగింది. కావున అక్రమ దందాలు నిర్వహించే వారిపై ఉక్కు పాదము మోపుతున్నట్లు డి.ఎస్.పి జీవన్ రెడ్డి తెలిపారు. ఇలాంటి కార్యకలాపాలు ఎవరు నిర్వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు..ది.



# సమస్య పరిష్కారానికి 'అపూర్వ'మైన చొరవ

## - ఆదర్శంగా నిలుస్తున్న మందమర్రి తహసిల్దార్

**మందమర్రి, ఏప్రిల్ 11, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి మండల తహసీల్దార్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన పనకంటి సతీష్ కుమార్ ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలను విజయవంతంగా ముందుకు తీసుకెళ్తూ, ప్రజల సమస్యల్ని తీరుస్తూ, సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రభుత్వ, ప్రజల మన్ననలు అందుకుంటూ పలువురు అధికారులకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. ప్రభుత్వ అధికారులు ఉద్యోగ ధర్మాన్ని నిబద్ధతతో విధులు నిర్వహించినపుడు ప్రజలు ప్రయోజనం పొందుతారని ప్రజలకు ఆత్మస్థైర్యాన్ని కలిగించే విధంగా తనదైన శైలిలో విధులు నిర్వహిస్తూ ప్రజలకు చేరువ అవుతున్నారు. వివరాల్లోకి వెళితే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువకిరణాల పథకం కోసం లబ్దిదారులు పెద్ద ఎత్తున దరఖాస్తు చేసుకుంటున్నారు. అట్టి పథకానికి మండల తహశీల్దార్ కార్యాలయం నుండి కులం, ఆదాయ ధ్రువపత్రాలను జత పరచాలని నిబంధన పెట్టడంతో లబ్దిదారులు పెద్ద ఎత్తున దరఖాస్తు చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఇదే అవకాశాన్ని అదునుగా భావించిన దళారులు సర్టిఫికేట్ లను గడువులోగా చేపిస్తామని నమ్మబలికి గాజుల సునిత అనే మహిళ నుండి కొంత డబ్బును అడ్వాన్స్‌గా తీసుకున్నారు. దరఖాస్తు స్వీకరణ చివరి గడువు దగ్గరపడుతుండడంతో ఆందోళన చెందిన మహిళ దళారిని నిలదీయగా అతను ఇంతవరకు దరఖాస్తూ చేయకపోవడంతో మోస పోయానని గ్రహించిన మహిళా బాధితురాలు శుక్రవారం తహసీల్దార్ తో జరిగిన విషయాన్ని తెలిపి న్యాయం చేయాలని వేడుకుంది. వెంటనే స్పందించిన తహసిల్దార్ సతీష్ కులం, ఆదాయ ధ్రువప్రత్రాలను మంజూరు చేసి ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సతీష్ మాట్లాడుతూ దరఖాస్తుదారులు దళారులను నమ్మి మోస పోవద్దని, జతపరచినవి సరైనవి ఐతే దరఖాస్తు చేసుకున్న వారికి నిర్ణీత సమయంలోగా ధ్రువపత్రం మంజూరువుతుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సమస్య పరిష్కారానికి 'అపూర్వ'మైన చొరవ, ఔదార్యానికి బాధితులు తహసిల్దార్ కి ధన్యవాదాలు తెలిపారు.




## ప్రజల దాహార్తి తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు
## రెబ్బన సీఐ బుద్దే స్వామి

**తిర్యానీ, సూర్య మేజర్ న్యూస్ :** పోలీసులు ఎప్పుడు ప్రజల కష్ట సుఖాలలో పాలుపంచుకుంటూ సమాజ శ్రేయస్ కోసం పని చేస్తూ ఉంటారని రెబ్బన సీఐ బుద్ధే స్వామి అన్నారు. తిర్యాణి మండల కేంద్రంలోని స్థానిక కొమరం భీం చౌరస్తాలో పోలీస్ మీకోసం కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల దాహార్తి తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెరుమండ్ల వెంకటేష్ గౌడ్, మోకు దెబ్బ నాయకులు తాళ్ల శ్రీనివాస్ గౌడ్, ఏఎస్ఐ నారాయణ హెడ్ కానిస్టేబుల్ ప్రభాకర్ కానిస్టేబుల్స్ శంకర్, శ్రీనివాస్, ఆటో డ్రైవర్ అధ్యక్షులు మల్లేష్, డ్రైవర్లు జుంగోని లింగమూర్తి గౌడ్, చంద్రమౌళి, ఆదివాసి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎస్సై

**జన్నారం, ఏప్రిల్ 11, సూర్య మేజర్ న్యూస్ :** జన్నారం మండల కేంద్రంలో పద్మశాలి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కూల్ వాటర్ తో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం స్థానిక ఎస్సై గుండేటి రాజవర్ధన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజ వర్ధన్ మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ విజయ్ కుమార్, కార్యదర్శి రేగొండి రాహుల్, బిల్ కలెక్టర్ అనిల్, సంఘం పట్టణ అధ్యక్షులు చెట్పల్లి కృష్ణ, ఉపాధ్యక్షులు కందుల రమేష్, ప్రధాన కార్యదర్శి అయ్యోరు శ్రీనివాస్, కోశాధికారి దోమల భాస్కర్, రాజమౌళి, అంజన్న, నరేందర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 14న అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో ఈ నెల 14వ తేదీన డా. బి. ఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను అధికారులు సమన్వయంతో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో డి.సి.పి.ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ లతో కలిసి జిల్లా అధికారులతో జయంతి వేడుకల నిర్వహణపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఈ నెల 14వ తేదీన ఘనంగా నిర్వహించాలని తెలిపారు. రోడ్లు-భవనాల శాఖ ఆధ్వర్యంలో హెలిప్యాడ్, పరిసరాలు, వాటరింగ్ పనులు చేపట్టాలని, జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో 108 అంబులెన్స్, ప్రథమ చికిత్స కిట్లు అందుబాటులో ఉంచాలని, అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అగ్నిమాపక వాహనం ఏర్పాటు చేయాలని తెలిపారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాజస్వ మండల అధికారి, మంచిర్యాల, నస్పూర్ మండలాల తహశిల్దార్ల సమన్వయంతో ప్రొటోకాల్ చేపట్టాలని, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో శిలాఫలకాల ఏర్పాట్లు, ఆహ్వాన పత్రికల చర్యలు తీసుకోవాలని, జిల్లా సంక్షేమ శాఖల అధికారులు తమ శాఖల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై నివేదికలు సిద్ధం చేయాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు అనంతరం గ్రామపంచాయతీల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలతో నివేదిక రూపొందించాలని తెలిపారు. వేడుకలలో ఎలాంటి అవకతవకలు జరుగకుండా పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని, అధికారులు తమకు కేటాయించిన విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ శివాజీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జి.ఓ.నం.129లో అంశాల పునఃపరిశీలనపై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతాం

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**



ప్రభుత్వ జి.ఓ.నం. 129లో పొందుపరిచిన అంశాల పునఃపరిశీలనపై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో పూర్వ గ్రామ రెవెన్యూ అధికారులు జి.ఓ. నం.129 అమలుపై దరఖాస్తు అందజేశారు. పూర్వ వి.ఆర్.ఓ.లు మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో పని చేసిన వి.ఆర్.ఓ.లను జి.ఓ.నం.121 ద్వారా ఇతర ప్రభుత్వ శాఖలలో సర్దుబాటు చేయగా తిరిగి రెవెన్యూ శాఖలోకి తీసుకునేందుకు ప్రభుత్వం జి.ఓ.నం. 129 ద్వారా ఆప్షన్ పద్ధతిలో తీసుకునే సందర్భంలో గత అనుభవం, సీనియారిటీ, పదోన్నతుల విషయంలో స్పష్టత లేనందున తమకు తగు న్యాయం చేయాలని కోరారు. రెవెన్యూ శాఖలో అందించిన సేవలు, అనుభవం, 2012, 2014, 2019 సం.లో ఎ.పి./టి.ఎస్. పి.ఎస్.సి. ద్వారా నియమించబడిన వి.ఆర్.ఓ.లకు తిరిగి పరీక్షలు నిర్వహించడం, 10వ తరగతి అర్హతతో ఉన్న పూర్వ వి.ఆర్.ఓ.ల విషయంలో ఎలాంటి వివరణ లేకపోవడం, పదోన్నతుల విషయంలో స్పష్టత లేకపోవడం అంశాలపై పునఃపరిశీలించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తులోని అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామని తెలిపారు.

## రాజీవ్ యువ వికాసంపై అవగాహన కల్పించాలి

## - ఎంపిడివో ప్రవీణ్ కుమార్

**వాంకిడి ఏప్రిల్ 11సూర్య మేజర్ న్యూస్:** పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో రాజీవ్ యువ వికాసం పథకంపై అవగాహన కల్పించాలని ఎంపిడివో ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం. నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని నిరుద్యోగ యువతి. యువకులకు పెట్టుబడి సాయం కింద రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడి రుణాలను అందిస్తుందని, ఈ విషయాన్ని ప్రజలందరికి తెలిసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే జాబ్ కార్డు కలిగిన ప్రతీ కుటుంబానికి 100 రోజులు పని కల్పించాలని అన్నారు. ఇంకుడు గుంతల నిర్మాణంపై దృష్టి సారించి అవసరమైన వారికి మంజూరు చేయాలని ఆదేశించారు. నర్సరీల నిర్వాహన ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏంపివో ఖాజా అజీజుద్దిన్, ఆర్డబ్ల్యూస్ ఏఈ శైలేదర్, ఏపివో శ్రావణ్ కుమార్. ఈసి మోసిన్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి అసత్య ప్రచారాలను నమ్మవద్దు

**జైపూర్ ,ఏప్రిల్ 11 ,సూర్య మేజర్ న్యూస్ :**

రేషన్ పంపిణీలో కేంద్రం కీలక పాత్ర పోషిస్తుందని బిజెపి నాయకుల అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని కాంగ్రెస్ నాయకులు కోరారు.



ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా ఉగాది రోజు ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు శుక్రవారం వేలాల స్థానిక కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని ఓర్వ లేక బిజెపి నాయకులు ప్రజలను తప్పుదొవ పట్టిస్తూ, అబద్దాలతో మభ్యపెడుతున్నారని మండిపడ్డారు.రేషన్ షాపుల వెంబడి, పిచ్చోళ్ళ మాదిరిగా గల్లి గల్లి తిరుగుతూ బిజెపి శ్రేణులు అబద్ధపు ప్రచారాలను ఖండిస్తున్నామన్నారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా నెరవేస్తూ, రేవంత్ సర్కార్ చేసే అభివృద్ధిని ప్రజలు గమనించాలని విజ్ఞప్తి చేశారు.

# అగ్ని ప్రమాదంతో కలిపోయిన మొక్కలను పరిశీలించినా ఎఫ్డిఓ భావని శంకర్

**కడెం,ఏప్రిల్ 11,సూర్య మేజర్ న్యూస్**

కడెం మండలం ఉడుంపూర్ అటవీ రేంజ్ పరిధిలోని రాంపూర్ అటవీ ప్లాంటేషన్లో అగ్ని ప్రమాదంతో కాలిపోయిన మొక్కలను, మైసంపేట్ గ్రాస్ ప్లాంట్ ను శుక్రవారం ఎఫ్డిఓ భవాని శంకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓతో కలిసి అగ్నికి ఆహుతైన మొక్కలను పరిశీలించి సూచనలు చేశారు. శాఖాహార జంతువుల కొరకు గ్రాస్ ప్లాంట్లను ఏర్పాటు చేసి సోలార్ సిస్టంతో త్రాగునీటి గుంతలలో వన్యప్రాణులకు ఈ వేసవిలో దాహం తీర్చేందుకు నీటిని అందుబాటులో ఉంచుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ప్రకాష్ అటవీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# ఉపాధి హామీలో ఫోటో యాప్ ను తొలగించాలి

## - ముంజం ఆనంద్ కుమార్



**కాగజ్నగర్ ,సూర్య మేజర్ న్యూస్**

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ మండలం వేంపల్లి గ్రామంలో జరుగుచున్న ఉపాధి హామీ పనులను శుక్రవారం పరిశీలించిన వ్యవసాయ కార్మిక సంగం జిల్లా కన్వీనర్ ముంజం ఆనంద్ కుమార్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పనిలో ఫోటో విధానం వల్ల కార్మికులు తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు. పని దిగిన తర్వాత ఫోటోల కోసం గంటల తరబడి మండుటెండలో కార్మికులు వేచి ఉండాల్సిన పరిస్థితి ఉందని, అలాగే మొబైల్ ఫోనుకు సిగ్నల్ అందక ఫోటోలు తీయడంలో తీవ్ర అంతరాయం కలుగుతుందని అన్నారు. పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కూడా లేవని ఆవేదన వ్యక్తం చేశారు .అధికారులు పెట్టే కొలతల వలన కార్మికులకు కూలి గిట్టుబాటు కావడం లేదని అన్నారు .పనులు ప్రారంభమైన నాటి నుండి బిల్లులు ఇవ్వలేదని అన్నారు. ఆత్మీయ భరోసా కింద లబ్ధిదారులకు ఆర్థిక సాయం ఇవ్వలేదని విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి కూలీల సమస్యలను దృష్టిలో ఉంచుకొని ఫోటో యాప్‌ను తొలగించి ,పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించి ,ఆత్మీయ భరోసా సహాయం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉపాధి కూలీలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ దండే విఠల్

**కౌటాల 11ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

మండలం కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మంచినీటి చలివేంద్రాన్ని ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్. శు క్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ




ఇంతటి ఎండ వేడిలో తపించిపోయే నిత్యం మార్కెట్‌కి వచ్చే ప్రజల కోసం తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేసిన కౌటాల మండల కాంగ్రెస్ నాయకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ గంగారం చింతలమానపల్లి కన్వీనర్ ఉమా మహేష్ నాయకులు నయిమ్, పారుపల్లి పోచం, కలీం, గట్టయ్య యాదవ్,భారత్,బార్కుట్ విఠల్,కోటేశ్,డోగ్గె రావి,భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిబా పూలే జయంతి జరిపిన పద్మశాలి కులస్తులు

**కాగజ్నగర్,సూర్య మేజర్ న్యూస్**

కాగజ్ నగర్, మండలం కోసిని గ్రామం వద్ద సంఘ సంస్కర్త ,క్రాంతి సూర్య, మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకల సందర్భంగా మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహానికి శుక్రవారం పూలమాలలు వేసి ఘనంగా




నివాళులర్పించిన కాగజ్ నగర్ పట్టణ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు దాసరి వెంకటేష్, కుల సంఘ నాయకులు.ఈ సందర్భంగా పద్మశాలి సంఘ నాయకులు మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల కోసం బాపూలే చేసిన పోరాటం చిరస్మరణీయమన్నారు. స్వాతంత్రం ముందు సమాజంలోని అన్ని వర్గాల వారికి సమొన్నత విద్య అందాలని పోరాటం చేసిన పోరాట యోధుడు మహాత్మ జ్యోతిబాపూలే అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి కొంగ సంపత్ కుమార్, ఉపాధ్యక్షులు పడాల రాజయ్య ,వంగరి రవికుమార్ పొట్ల బత్తిని సదానందం, గౌరవ సలహాదారు గడుదాసు శంకరయ్య, సంయుక్త కార్యదర్శి దాసరి నారాయణ ,గుండు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న బాధితురాలిని పరామర్శించిన ఎమ్మెల్యే డా, పాల్వాయి

**కాగజ్నగర్, సూర్య మేజర్ న్యూస్**

హైదరాబాద్: నగరంలోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సిర్పూర్ నియోజకవర్గం లోని పెంచికల్ పేట్ మండలం ఎల్లూర్ గ్రామానికి చెందిన డోకె నారాయణ సతీమణి లక్ష్మిని శుక్రవారం పరామర్శించి, డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యాన్ని అందించాలని కోరిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు.



## మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం ఆదర్శనీయం

**దస్తురాబాద్, ఏప్రిల్ 11 సూర్య మేజర్ న్యూస్:**

మండలం పరిషత్ ప్రాథమిక పాఠశాల పెర్కపల్లిలో మహాత్మ జ్యోతిరావ్ ఫూలే జయంతి సందర్భంగా అయన చిత్రపటానికి పుష్పాలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల




ప్రధానోపాధ్యాయులు తుంగూరి వెంకట్రాజం మాట్లాడుతూ పూలే త్యాగాలను, సమాజానికి చేసిన సేవలను గుర్తు చేసారు.బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేశారు అన్నారు. అంటరానితనం, కుల వివక్ష నిర్మూలన కోసం పూలే అలుపెరుగని పోరాటం చేశారని తెలిపారు. స్త్రీ విద్య కోసం పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే అని ఉద్ఘాటించారు. సమసమాజ నిర్మాణంలో జ్యోతిరావు పూలే కీలక పాత్ర పోషించారని గుర్తుచేసుకున్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అభివర్ణించారు. పూలే ఆశయ సాధనకు కృషి చేయడమే మనం అర్పించే ఘన నివాళి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ లక్ష్మి, ఉపాధ్యాయురాలు రాధిక మరియు పిల్లలు పాల్గొన్నారు.

## సీనీ తార శ్రీదేవి రాకతో మంచిర్యాలలో సందడి
## .... షాపు యజమానుల కుటుంబ సభ్యులతో కలిసి పండరీనాథ్ సిల్క్ ప్రారంభించిన హీరోయిన్....
## మొదటిరోజు ఆపర్ల కై ఎగబడ్డ మహిళలు,పెద్దసంఖ్యలో వచ్చిన మహిళలు,యువత

**మంచిర్యాల,ఏప్రిల్ 11, సూర్య మేజర్ న్యూస్**

సినీ తార శ్రీదేవి మంచిర్యాలకు శుక్రవారం రావడంతో మంచిర్యాలలో సందడి నెలకొన్నది.కోర్ట సినిమా హీరోయిన్ శ్రీదేవి మంచిర్యాల జిల్లా కేంద్రంలోని పండరీనాథ్ సిల్క్ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవంలో పాల్గొని సందడి చేశారు. నూతనంగా ఏర్పాటు చేసిన షాపింగ్ మాల్‌ను ఆ షాపు యజమానులైన పోతు మల్లిఖార్జున్, పోతు సత్యంలు,వారి కుటుంబ సభ్యులతో కలిసి నటి శ్రీదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా షాప్‌లో కలియ తిరుగుతూ పట్టు చీరలను ప్రదర్శిస్తూ సందడి చేశారు. షాపింగ్ మాల్‌లో నాణ్యతతో కూడిన, అందరికీ అనువైన ధరల్లో వస్త్రాలు లభిస్తాయని తెలిపారు. హీరోయిన్?ను చూడటానికి యువత పెద్ద సంఖ్యలో షాపింగ్ మాల్ వద్దకు తరలివచ్చారు. ఆమెతో కలిసి ఫొటోలు దిగేందుకు పోటీ పడ్డారు. అదేవిధంగా పలువురు జూనియర్ కళాకారులు తదితరులు కార్యక్రమానికి హాజరై ప్రదర్శనలు ఇచ్చారు. తమదైన శైలిలో స్థానికులను నవ్వించిన శ్రీదేవి జూనియర్ ఆర్టిస్టులతో కలిసి డాన్సులు చేసి ప్రేక్షకులను అలరించారు.



## వేసవి కాలంలో పిల్లలపట్ల జాగ్రత్తగా ఉండాలి
## - సీఐ అల్లం నరేందర్

**లక్షెట్టిపేట, ఏప్రిల్11, సూర్య మేజర్ న్యూస్ :**

వేసవికాలంలో తమ పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని




లక్షెట్టిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ అల్లం నరేందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సీఐ నరేందర్ మాట్లాడుతూ.. వేసవికాలం కావడంతో ప్రస్తుతం పాఠశాలకు సెలవులు సమీపిస్తుండగా ఈ ప్రాంతం గోదావరి పరివాహక ప్రాంతం కావున పిల్లలు సమీపంలోని గోదావరిలో, వ్యవసాయ బావుల్లో స్నేహితులతో కలిసి ఈతకు వెళ్లి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.అలాగే ఎండలో తిరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. నీడ పట్టున ఉండే ఆటలు ఆడుకునే విధంగా చూసుకోవాలన్నారు. వేసవి కాలంలో తమ పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు వహించాలని లక్షెట్టిపేట,దండేపల్లి, జన్నారం మండల ప్రజలను ఉద్దేశించి తెలిపారు.

## మట్టిలో మాణిక్యం సరస్వతీ పుత్రుడు ఆ పేదింటి బిడ్డ
## - ఆర్థిక శాస్త్రంలో డాక్టరేట్ అందుకున్న మౌల్కర్ రాజేశ్వర్

**కాగజ్నగర్,సూర్య మేజర్ న్యూస్**



కాగజనగర్ మండలంలోని సీతానగర్ గ్రామానికి చెందిన మౌల్కర్ రాజేశ్వర్ కు తెలంగాణ యూనివర్సిటీ,సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ స్టడీస్-హైదరాబాద్ సంయుక్తంగా నిర్వహించిన పీహెచ్డీ పరిశోదన ఆర్థిక శాస్త్ర విభాగం లో ప్రొఫెసర్ ఇ.రేవతి డైరెక్టర్ సెస్ మరియు ప్రొఫెసర్. సురేష్ రెడ్డి పర్యవేక్షణలో ఎకనామిక్ అనాలిసిస్ ఆఫ్ ఫార్మ్ -లెవెల్ అడపిటేషన్ టు క్లైమేట్ చేంజ్ ఇన్ డ్రైల్యాండ్ ఆగ్రో-ఎకోసిస్టం :ఏ స్టడీ ఇన్ తెలంగాణ , అను పరిశోధన అంశం పై డాక్టరేట్ ను ప్రధానం చేయడం జరిగింది. మౌల్కర్ రాజేశ్వర్ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో ఎం ఏ ఎకనామిక్స్ పూర్తి చేశారు. ప్రముఖ సంస్థలైన" ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ"- హైదరాబాద్, " సెంట్రల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఫర్ డ్రైలాండ్ అగ్రికల్చర్ (క్రిడా )- హైదరాబాద్, అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఆస్కి ), ఇంటర్ నేషనల్ లైవ్ స్టాక్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్( ఇ్లరి )-ఢిల్లీ, బ్యాంకార్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్(బర్డ్ )-లక్నో, నాబార్డ్ కన్సల్టేన్సీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్(న్యాబ్ కాన్స్)- హైదరాబాద్ మరియు సెంటర్ ఫర్ ఎకనామీ అండ్ సోషల్ స్టడీస్- హైదరాబాద్ మొదలయినా సంస్థలలో పని చేయడం జరిగింది. రాజేశ్వర్ తన పీహెచ్డీ పరిశోధన పత్రాలను జాతీయ మరియు అంతర్జాతీయ జర్నల్స్ లో ప్రచురించడం జరిగింది. రాజేశ్వర్ డాక్టరేట్ పొందడం పట్ల కుటుంబ సభ్యులు, గ్రామస్థులు, బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేశారు.

## సి సి సి టౌన్షిప్ షిప్‌లో బస్తీ చలో గావ్ చలో

**శ్రీరాంపూర్ ఏప్రిల్ 11 సూర్య మేజర్ న్యూస్:**

బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నస్పూర్ పట్టణ అధ్యక్షులు సత్రం రమేష్ ఆధ్వర్యంలో సీసీసీ టౌన్ షిప్ లో బస్తీ ఛలో/ గావ్ ఛలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఆకుల అశోక్ వర్ధన్, పులగం తిరుపతి పాల్గొన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం హనుమాన్ గుడిలో పూజలు నిర్వహించి 243బూత్ సమావేశం నిర్వహించి అనంతరం డంప్ యార్డ్ ను సందర్శించడం జరిగింది. ఈ డంపు యాడ్ వల్ల స్థానిక ప్రజలను ఇబ్బంది పడుతున్న సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ఈ యాడ్ వల్ల ఎంతోమంది ప్రజలు శ్వాసకోస వ్యాధులతో ఇబ్బంది పడుతున్నారు. నస్పూర్ గ్రామపంచాయతీ పేరుకు మాత్రమే నగరపాలక సంస్థగా మారింది కానీ అభివృద్ధి శూన్యం అని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో నస్పూర్ పట్టణ సీనియర్, రాష్ట్ర, జిల్లా, పట్టణ ప్రధాన కార్యదర్శిలు, వివిధ మోర్చా నాయకులు, బిజెపి అభిమానులు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

